## రైస్ మిల్లర్లపై విజిలెన్స్ విచారణ జరిపిస్తాం

- సివిల్ సప్లై డీఎం కనుసన్నల్లోనే రైతులను దోచుకుంటున్నారు
- విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి
- జడ్పీ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ

జెడ్పీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీఎస్ఆర్

కృష్ణకాలనీ, జూన్ 11 : రైతులను దోచుకుతింటున్న రైస్ మిల్లర్లపై విజిలెన్స్ విచారణ జరిపించి మిల్లులను మూసివేయిస్తామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హెచ్చరించారు. మంగళవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో జడ్పీ వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభా రఘుపతిరావు అధ్యక్షతన జడ్పీ సాధారణ సర్వస భ్య సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు.

సమావేశంలో ముందుగా జిల్లాలోని ఆయా శాఖల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా మొగుళ్లపల్లి జడ్పీటీసీ జోరుక సదయ్య మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని రకాల వడ్లకు రూ.500 బోనస్ ఇస్తానని చెప్పి, ఇప్పుడు కేవలం సన్నాలకే ఇస్తామంటే దొడ్డు వడ్లు పండించిన వారి పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఎమ్మెల్యే స్పందిస్తూ దొడ్డు బియ్యం ప్రజలకు ఉచితంగా ఇస్తుండడంతో రేషన్ డీలర్లు బియ్యానికి బదులు వారికి డబ్బులు ఇస్తూ బియ్యం అమ్ముకుంటున్నారన్నారు. పేదలకు సన్న బియ్యం ఇవ్వాలనే లక్ష్యంతో ప్రభుత్వం సన్నవడ్లు పండించిన వారికే బోనస్ అని ప్రకటించిందన్నారు. రైతులు పండించిన ప్రతి గింజనూ కొనాలని ప్రభుత్వం సివిల్ సప్లై అధికారులకు సూచించడంతో వారు మిల్లర్లతో చేతులు కలిపి క్వింటాలు ధాన్యానికి ఏడు కిలోలు కోతలు విధిస్తున్నారన్నారు. అయినప్పటికీ సివిల్ సప్లై డీఎం రాఘవేంద్రరావు ఇప్పటి వరకు రైస్ మిల్లులకు ఎలాంటి నోటీసులు ఇవ్వ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశా లలు పునఃప్రారంభమవుతుండడంతో పెండింగ్ పనులు పూర్తి చేయాలని సంబం ధిత అధికారులను ఆదేశించారు. మల్హర్ ఎంపీపీ మాట్లాడుతూ తమ మండలంలో ని ఓ ఉపాధ్యాయుడు పాఠశాల ప్రారం భం, ముగింపు రోజే వస్తాడని తెలుపగా సదరు ఉపాధ్యాయుడి సర్వీస్‌ను పూర్తిగా రిమూవ్ చేయాలని ఎమ్మెల్యే డీఈవోను ఆదేశించారు. జిల్లాకు సాకేత్ విత్తనాలు 3వేల ప్యాకెట్లు కావాలని నివేదిక పంపిం చగా కేవలం 500 ప్యాకెట్లు మాత్రమే వచ్చాయని జిల్లా వ్యవసాయశాఖ అధి కారి ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. మిగతా 2,500 ప్యాకెట్లు త్వరగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారు లకు సూచించారు. విత్తన ప్యాకెట్ ధర రూ.800 ఉంటే దుకాణాదారులు రూ. 2,500 విక్రయిస్తున్నారని, అయినా వ్యవ సాయశాఖ అధికారులు పట్టించుకోకుండలే దని తన దృష్టికి వచ్చిందన్నారు. చిట్యాల మండలంలో లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు చోరీకి గురయ్యా యని, అయినా ఆ శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని జడ్పీటీసీ గొర్రె సాగర్ సభ దృష్టికి తెచ్చారు. అధికారుల నిర్లక్ష్యంతోనే ఇలాంటి ఘటనలు జరుగు తున్నాయని, మరోసారి జరిగితే కఠిన చ ర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హెచ్చ రించారు. విద్యుత్ సరఫరా విషయమై లాక్ బుక్‌లో ఎప్పటికప్పుడు సమాచారం రాయాలనీ, ట్రాన్స్‌ఫార్మర్లు కాలితే 3-4 నెలలైనా పంపించడం లేదని తమ దృష్టికి వచ్చిందని ఎమ్మెల్యే అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల కోసం రూ.15వేల కోట్లు కేటాయించారని, రైతు లు డీడీలు తీస్తే వెంటనే ట్రాన్స్‌ఫార్మర్లు ఇవ్వాలని ఆదేశించారు. విద్యుత్ సరఫ రాలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. వైద్య, ఆరో గ్యశాఖ అధికారులు సీజనల్, అంటు వ్యా ధులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, డాక్టర్లు లేని పీహెచ్‌సీలో వెంటనే డాక్టర్లను నియ మించాలని సూచించారు. కాగా అంతకు ముందు నీటి పారుదలశాఖలో జిల్లాకు ఒక్క సూపరింటెండెంట్ ఇంజినీరు, భూ పాలపల్లి, కాటారం డివిజన్లకు ఇద్దరు డీ ఈలు ఉండాలని, జిల్లాకు సంబంధించిన ఖనిజ సంపదను అదే జిల్లాలో ఖర్చు చేయాలని, రాష్ట్రమంతా వినియోగంచుకో వచ్చనే జీవో రద్దు చేయాలని ఎమ్మెల్యే తీ ర్మానం చేయగా సభ్యులు ఏకగ్రీవంగా ఆ మోదించారు. అలాగే ఎం పీటీసీ, జడ్పీటీ సీలం కరోనాతో ఐదేండ్లు పదవిలో కొన ససాగలేదని, ప్రభుత్వం తమ పదవీ కా లాన్ని మరో రెండేండ్లు పొడిగించాలని, లే కుంటే పాత రిజర్వేషన్లే కొనసాగించాలని కాటారం ఎంపీపీ పంతకాని సమ్మయ్య ప్రతిపాదించగా సభ్యులు ఆమోదించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వ ర్లు, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, సూపరిం టెండెంట్ విజయపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థినికి ఆర్థిక సాయం

ములుగురూరల్, జూన్ 11 : ఐటీలో ప్రవేశం పొందిన నార్లాపూర్ గ్రామానికి చెందిన సంకె పల్లవికి కాంగ్రెస్ నాయకు డు ఎర్రబెల్లి మనోజ్‌రావు మంగళవారం రూ.50వేల ఆర్థిక సాయం మేడారంలో అందజేశారు. మనోజ్‌రావు మాట్లాడుతూ మంత్రి సీతక్క, పార్టీ అధ్యక్షుడు అశోక్ ఆదేశాల మేరకు పల్లవి ఉన్నత చదువుల కోసం ఆర్థిక సాయం చేసినట్లు వివరిం చారు. పార్టీ మండల అధ్యక్షుడు దేవేంద ర్, మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ లచ్చుప టేల్, జిల్లా నాయకులు ప్రవీణ్, శోభన్, గంపల శివ, భిక్షపతి, గాంధీ ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**సవరణ**

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా తేది: 08-06-2024 నందు ప్రచురించబడిన కెనరా బ్యాంకుకు సంబంధించిన వెహికిల్ ఆక్షన్ సేల్ నోటీసు నందు 4వ నెంబరు పేరు సిహెచ్. అశోక్‌కుమార్ తండ్రి: సిహెచ్. రామకిషన్‌కు బదులుగా చిందాలియా అరుణ్, తండ్రి: సిహెచ్. రామకిషన్‌గా చదువుకోగలరు. యజమాని పేరు : చిందాలియా అరుణ్, తండ్రి: రామకిషన్ సం/- ఆథరైజ్డ్, కెనరా బాంక్

**CHANGE OF NAME**

★I, KOMANDLA DEVENDER REDDY, S/o. KOMANDLA YAKUB REDDY, M/o. KOMANDLA UPENDRA (New Name), previously KOMALLA DEVENDER, S/o. KOMALLA YAKAIAH, M/o. KOMALLA UPENDRA (Old Name), R/o. H.No. 11-12-613, Road No. 13B, "O" City, Warangal Dist.-506002, T.S., and solemnly declare.
NTW-17110

**కావలెను**

★HIV Prevention Programలో పని చేయుటకు అనుభవం గల Female GNM & ORWలు కావలెను. Send your Resume on or before 15/6/2024, rdmm.wgl@gmail.com, Cont: 9849688581, 9959711470.
NTW-00

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**For Classified Ads**
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556
9182777557 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565

## పాముకాటుతో బాలిక మృతి

రాణి(ఫైల్)

మంగపేట, జూన్ 11 : పాము కాటుతో బాలిక మృతి చెందింది. బంధువుల కథనం ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం బండి రేవుకు చెందిన దండియాల రాణి (14) తల్లి చనిపోయినప్పటి నుంచి మంగపేట మండలం కమలాపురం లోని మేనమామ వద్ద ఉంటూ తన అక్కతో కలిసి కూలీ పనులకు వెళ్తుంది. మూడు రోజుల క్రితం దేవనగరంలో ఉన్న పెద్దమ్మ ఇంటికి వెళ్లింది. మంగ ళవారం మధ్యాహ్నం స్నేహితులతో కలిసి అక్కడి బల్లపై ఆడుకుంటూ కా లు కిందపెట్టింది. ఈ క్రమంలో కాలు ను ఏమో కరిచినట్లు అనిపించి చూడ గా రక్తం వస్తుండడంతో బల్లకింద చూ డగా ఓ ఎలుక పరుగెత్తుతూ కనిపిం చింది. కాలిపై ఎలుక కరిచిందని భావించారు. కొద్దిసేపటి తర్వాత రాణి సొమ్మసిల్లి పడిపోవడంతో పాము కాటుకు గురైనట్లు తెలుసుకొని రాజుపే టలోని ఆర్ఎంపీ వద్దకు అక్కడి నుంచి ఏటూరునాగారం సామాజిక వైద్యశా లకు తరలించగా, పరిస్థితి విషమించి మృతి చెందింది.

## వృద్ధురాలి సమస్యను పరిష్కరించిన ఎస్సై

గోవిందరావుపేట, జూన్11 : మ చ్చాపూర్‌కు చెందిన వృద్ధురాలు కుమ్మ రికుంట్ల నర్సమ్మ తన సమస్యను పరి ష్కరించాలని ప్రస్రా ఎస్సై కమలాకర్ ఉత్తరం రాశారు. ఉత్తరంలో తన నలు గు రు కు మారులు పట్టించుకోకపో డంతో అనాథవుతున్నానని పేర్కొం ది. స్పందించిన ఎస్సై మంగళవా రం వృద్ధురాలి ఇంటికి వెళ్లి నలుగురు కుమారులకు కౌన్సెలింగ్ ఇచ్చారు.

### 'ఆదివాసీలకు అండగా ఉంటాం'

వెంకటాపురం (నూగూరు), జూన్ 11 : కుమ్రంభీం కాలనీలోని ఆదివా సీల సాగులో ఉన్న భూమి దక్కేవరకూ వారికి అండగా ఉంటామని ఆదివాసీ సంఘాల నాయకులు అన్నారు. ఆ భూమికి హక్కు పత్రాలివ్వాలని మం డల కేంద్రంలో చేపట్టిన రిలే దీక్ష శిబి రాన్ని ఆదివాసీ సంఘాల నాయకులు మంగళవారం సంఘీభావం తెలిపా రు. కొర్సానర్సింహామూర్తి, పూనెం సా యిదొర, ప్రతాప్, మహేశ్, ఉన్నారు.

# సర్కారు బడుల్లో సమస్యల తిష్ట

- నేటి నుంచి పాఠశాలలు పున:ప్రారంభం
- విద్యార్థులు లేక 30 స్కూళ్ల మూసివేత
- శిథిలావస్థలో మూడు పాఠశాలలు
- 212 పాఠశాలల్లో పూర్తికాని అమ్మ ఆదర్శ పనులు
- నేడు జంగేడులో పుస్తకాలు, యూనిఫాం పంపిణీ చేయనున్న ఎమ్మెల్యే జీఎస్ఆర్

విద్యార్థులు లేక మూత పడిన భూపాలపల్లి పట్టణంలోని గంద్రపల్లి పాఠశాల

జయశంకర్ భూపాలపల్లి. జూన్ 11 (నమస్తే తెలంగాణ ) : బడిగంట మోగింది. నేటి నుంచి పాఠశాలలు పున:ప్రారంభం కానున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 432 ప్రభుత్వ పాఠశాలల్లో 20,870 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో కలిపి మొత్తం 48 వేల మంది చదువుకుం టున్నారు. కాగా, కేసీఆర్ ప్రభుత్వం మన ఊరు-మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాలల అభివృద్ధికి నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మన ఊరు-మన బడిని అమ్మ -ఆదర్శ పాఠశాలలుగా మార్చి అవే నిధులతో సౌకర్యాలు కల్పిస్తున్నది. అయితే నేటి నుంచి పాఠశా లలు పున:ప్రారంభం కానుండగా బడుల్లో సౌకర్యాలు పూర్తిస్థాయిలో మెరుగుపడలేదు. 190 పాఠశాలల్లోనే పనులు పూర్తికావస్తున్నాయి. ఇంకా 212 స్కూళ్లలో పనులు పూర్తి కావాల్సి ఉంది. 30 పాఠశాలలు విద్యా ర్థులు లేక మూతపడ్డాయి. మరో మూడు పాఠశాలలు పూర్తిగా శిథిలావస్థలో ఉన్నాయి. అలాగే, జిల్లాలోని 432 పాఠశాలల్లో 1,804 మంది ఉపాధ్యాయులు ఉండాల్సి ఉండగా 1,417 మంది మాత్రమే ఉన్నారు. ఇంకా 387 మంది కొరత ఉన్నది. 1,96,110 పుస్తకా లకు గాను ఇప్పటి వరకు 1,35,406 మాత్రమే వచ్చాయి. అలాగే యూనిఫాం కుట్టే ప్రక్రియ సైతం ఇంకా కొనసాగుతూనే ఉంది. సమస్యల నడుమ నేడు బడులు ప్రారంభం కాబోతున్నాయి. నేడు జిల్లా కేంద్రం లోని జంగేడు హైస్కూల్‌లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణరెడ్డి పాఠశాలను ప్రారంభించి విద్యార్థులకు పుస్త కాలు, యూనిఫాం పంపిణీ చేయనున్నారు.

### విద్యార్థులు లేక పాఠశాలల మూసివేత

విద్యార్థులు లేక జిల్లాలోని 30 పాఠశాలలను అధికా రులు మూసివేశారు. భూపాలపల్లి మండలంలో ఎని మిది, చిట్యాల మండలంలో ఒకటి, గణపురం మండ లంలో రెండు, కాటారం మండలంలో రెండు, గోరికొత్త పల్లి మండలంలో మూడు, మహదేవపూర్ మండలంలో మూడు, మల్హర్ మండలంలో ఐదు, మొగుళ్లపల్లి మండ లంలో ఒకటి, మహాముత్తారం మండలంలో రెండు, రేగొండ మండలంలో రెండు, టేకుమట్ల మండలంలో ఒక పాఠశాలను మూసివేశారు. ప్రస్తుతం ఈ పాఠశాల భవనాలు పశువుల పాకలుగా, మరికొన్ని భవ నాలు అంగన్‌వాడీ కేంద్రాలుగా మారాయి.

### ఉపాధ్యాయుల కొరత.. అందని పుస్తకాలు

జిల్లాలో 432 ప్రభుత్వ పాఠశాలలుండగా ఉపాధ్యా యులు 1,417 మంది మాత్రమే ఉన్నారు. మొత్తం 1,804 మంది ఉండాల్సి ఉండగా 387 మంది కొరత ఏర్పడింది. ప్రభుత్వం పాఠశాలల్లో 20,870 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. జిల్లాకు మొత్తం 1,96,110 పాఠ్యపుస్తకాలు అవసరం ఉండగా ఇప్పటి వరకు 1,35,406 పుస్తకాలు మాత్రమే వచ్చాయి. ఇం కా 60,704 పాఠ్య పుస్తకాలు రావాల్సి ఉంది. అలాగే 1,23,611 నోట్ బుక్స్ వచ్చాయి. 10,478 మంది బాలికలకు, 10,232 మంది బాలురకు రెండేసి జతల చొప్పున యూనిఫాం అందాల్సి ఉంది. కాగా చాలా వరకు యూనిఫాంలు స్టిచ్చింగ్ దశలోనే ఉన్నాయి.

### 190 పాఠశాలల్లోనే పనులు పూర్తి..

జిల్లాలోని 432 ప్రభుత్వ పాఠశాలల్లో కేవలం 190 పాఠశాలల్లో మాత్రమే అమ్మ-ఆదర్శ పనులు పూర్తికా వచ్చాయి. గతంలో కేసీఆర్ ప్రభుత్వం మన ఊరు-మన బడి కార్యక్రమం ద్వారా నిధులు మంజూరు చేసి పనులు చేపట్టింది. దాదాపుగా అప్పుడు ప్రారంభించిన పనులే ఇప్పుడు పూర్తికావచ్చాయి. కలెక్టర్ భవేశ్‌మిశ్రా ప్రత్యేక దృష్టి సారించి పనులను వేగవంతం చేయిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పనులకు అమ్మ-ఆదర్శ పాఠశాలలుగా పేరు మార్చి పాఠశాలల్లో అభివృద్ధి పనులను కొనసాగించింది.

ఇంకా మరమ్మతు పనులు పూర్తికాని భూపాలపల్లిలోని పుల్లూరురామయ్యపల్లి పాఠశాల

అయితే ఇంకా 212 పాఠశాలల్లో పనులు పూర్తి కావాల్సి ఉంది. తరగతి గదుల నిర్మాణం, కరెంటు సౌకర్యం, తాగునీరు, గదులు మరమ్మత్తులు చేయడం, ఫ్లోరింగ్ మరమ్మత్తు లు చేయిస్తున్నారు. 212 పాఠశా లల్లో పనులు పెండింగ్ లో ఉన్నాయి. కాగా, పలిమెల మండలం అప్పాజిపేట, కాటారం మండలం దామెర కుంట, భూపాలపల్లి మం డలం మోరంచపల్లి గ్రామా ల్లోని ప్రభుత్వ పాఠశాలలు పూర్తిగా శిథిలావస్థలోకి చేరాయి. పాఠశాలలు ఎప్పుడు కూలుతాయో తెలియని పరిస్థితి నెలకొనడంతో విద్యార్థులను చెట్ల కింద, పక్కనే ఉన్న ఇతర గదుల్లో కూర్చోబెట్టి విద్యాభోదన చేస్తు న్నారు. శిథిలావస్థలో ఉన్న పాఠశాలల పనులను ఇప్పటి వరకు ప్రారంభించలేదు.

నల్లాల వివరాలు నమోదు చేసుకుంటున్న అధికారులు

## మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లపై సర్వే

మహదేవపూర్/ గణపురం, జూన్ 11 : మహదేవపూర్, గణపురం మండలాల్లో మంగళవారం మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లపై అధికారులు సర్వే నిర్వహించారు. మహదేవపూర్ మండలకేంద్రంతోపాటు బొమ్మా పూర్, సూరారం, బ్రాహ్మణపల్లి, అంబట్‌పల్లి, ఎన్కపల్లి, రాపల్లికోట, పెద్దం పేట, కుదురుపల్లి, ఎడపల్లి ఎల్‌కేశ్వరం, బెగ్లూర్ గ్రామాల్లో ప్రత్యేక బృందం సభ్య లు ఇంటింటికీ తిరుగుతూ మిషన్ భగీరథ తాగు నీరు సకాలంలో వస్తుందా.. ఇబ్బందులు ఉన్నాయా అడిగి తెలుసుకుంటున్నారు. కనెక్షన్ యజమాని వివరాలు సేకరిస్తున్నారు. ఇప్పటివరకు నల్లా కనెక్షన్ లేని వారి వివరాలను నమోదు చేసుకుంటున్నారు. సర్వే జరుగుతున్న తీరును ఎంపీడీవో వెంకటేశ్వర్లు పరిశీలించి అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు సమ్మయ్య, రాజు, సృజన్, రమేశ్, దామోదర్‌రెడ్డి, ఏఈవోలు ధర్మేందర్, రచన, ఐ కేపీ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే గణపురం మండలంలో సంబంధిత కార్య దర్శి మొబైల్ యాప్‌లో ప్రతిరోజూ కనీసం 50 మిషన్ భగీరథ కనెక్షన్ల నమోదు చేస్తున్నారు. మేజర్ గ్రామ పంచాయతీలైన గణపురం, చెల్పూర్‌కు అదనపు సిబ్బందిని కేటాయించి వారికి లాగిన్లను ఇచ్చారు.

## వివాహిత అదృశ్యం

తప్పిపోయిన స్వాతి

గోవిందరావుపేట, జూన్11 : మండలంలోని రాంనగర్ గ్రామానికి చెందిన అజ్మీరా స్వాతి ఈ నెల 9న అదృశ్యమైనట్లు పస్రా ఎస్సై కమలాకర్ తెలిపా రు. ఆయన కథనం ప్రకారం.. రాంనగర్ గ్రామానికి చెందిన అజ్మీరా వినోద్‌కు మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన స్వాతితో 11 ఏండ్ల క్రితం వివాహం అయింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కానీ, మొదటి నుంచి భార్యా భర్తలు గొడవ పడుతుండే వారు. ఈ క్రమంలో 9న ఇద్దరికి గొడవ జరగగా వినోద్ రాంనగర్ నుంచి గోవిందరావుపేటకు వచ్చి సాయంత్రం ఇంటికి వెళ్లే సరికి స్వాతి ఇంట్లో కనిపించలేదు. ఆమె ఆచూకీ కోసం బంధువుల వద్ద ఆరా తీయగా రాలేదని తెలిపారు. దీంతో మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## తొలకరి పలకరింపు

వాజేడు మండలంలో కురుస్తున్న వర్షం

వాజేడు, జూన్ 11 : మండలంలో మంగళవా రం సాయంత్రం తొలకరి వర్షం కురియడంతో అన్న దాతలు పులకించి పోయా రు. ఎండతో ఇబ్బందులు పడిన ప్రజలు వాతావరణం చల్లబడడంతో ఉపశమనం పొందారు. అన్న దాతలు పొలాల్లో దుక్కులు దున్నే పనిలో నిమగ్నమయ్యారు.

## 'రైతు నేస్తం'ను సద్వినియోగం చేసుకోవాలి

### ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి


వీసీలో పాల్గొన్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

ములుగురూరల్, జూన్ 11 : వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానంపై ఏర్పాటు చేస్తున్న రైతు నేస్తం కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం జిల్లాకేంద్రం లోని రైతు వేదిక నుంచి వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో రైతులతో కలిసి కలె క్టర్, వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా జిల్లాలో వ్యవసాయ శా ఖ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను మం త్రికి వివరించారు. అనంతరం కలెక్టర్ రైతుల తో మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో జరి గే మార్పులు, ఆవిష్కరణలు క్షేత్ర స్థాయిలో తీసుకెళ్లేందుకు ప్రతి మంగళవారం రైతు నే స్తం పేరుతో రైతు వేదికల్లో నిర్వహించే కార్య క్రమాల ద్వారా వ్యవసాయ రంగానికి సాంకే తికతను అనుసంధానం చేస్తుందని తెలిపారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రభుత్వం కార్యక్రమాన్ని చేప ట్టిందన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగు బడి పొందేలా అన్నదాతలు నూతన విధానా లు అవలంభించాలని సూచించారు. జిల్లా వ్యవసాయశాఖ అధికారి విజయచంద్ర, ఏవో సంతోష్, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## పైప్‌లైన్ స్థలాన్ని ఆక్రమిస్తే చట్ట రీత్యా చర్యలు

### ఐజీ డీఈ యశ్వంత్

ములుగు, జూన్ 11 (నమస్తే తెలంగాణ) : దేవాదుల ప్రాజెక్టు పైప్‌లైన్ భూమిని ఆక్ర మించే వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుం టామని ఐజీ డీఈ యశ్వంత్ అన్నారు. జిల్లా కేంద్రంలోని లీలాగార్డెన్ వెనుక వైపు రియల్ ఎస్టేట్ వెంచర్ చేస్తున్న వ్యాపారులు రంగారా వుపల్లి నుంచి అన్నంపల్లి మీదుగా నర్సంపేట నియోజకవర్గంలోని రంగయ్య చెరువుకు వెళ్లే దేవాదుల పైప్‌లైన్ భూమిని కబ్జా చేసి ప్లాట్లకు వెళ్లేందుకు మొరం పోసి చదును చేసినట్లు చెప్పారు. విషయం తెలుసుకొని గత నెల 29న రియల్ ఎస్టేట్ వ్యాపారులకు నోటీసు లను జారీ చేసి ప్రజలకు తెలిసేలా బహిరం గంగా హెచ్చరిక ఫ్లెక్సీని ఏర్పాటు చేశామన్నా రు. అయినప్పటికీ సదరు రియల్ ఎస్టేట్ వ్యా పారులు తాము ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని తొల గించి పనులు చేస్తున్నారని తెలిపారు. జాతీ య రహదారి వద్ద కందకం తీయించి దారిగా ఉపయోగించకుండా తమ శాఖ ద్వారా చర్య లు చేపడుతామన్నారు. ఆయా రియల్ ఎస్టేట్ వెంచర్లలో ప్లాట్లు కొనే ప్రజలు దారి విషయా న్ని గమనించి పూర్తి వివరాలు తెలుసుకున్న తర్వాతనే ప్లాట్లు కొనుగోలు చేయాలని సూ చించారు. భవిష్యత్‌లో తమ శాఖకు చెందిన పైప్‌లైన్‌పై నుంచి ఎట్టి పరిస్థితుల్లో రోడ్డుగా ఉపయోగించబోనివ్వమని తెలిపారు.

## భూ నిర్వాసితులకు పరిహారం వచ్చేలా చూస్తా

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్, జూన్ 10 : కొండం పల్లి గ్రామ భూ నిర్వాసితులకు పరిహారం వచ్చేలా చూస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనా రాయణరావు అన్నారు. మంగళవారం కలెక్ట రేట్‌లో భూపాలపల్లి కేటీకే ఓసీ-3 గని విస్తర ణలో భూములు కోల్పోయిన గణపురం మండలం కొండంపల్లి గ్రామస్తులతో నష్ట పరిహారంపై కలెక్టర్ భవేశ్‌మిశ్రాతో కలిసి ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. ఈ సంద ర్భంగా జీఎస్ఆర్ మాట్లాడుతూ వ్యవసాయ భూముల ధరలకు అనుగుణంగా, భూ చట్టం ప్రకారం నష్టపరిహారం అందేలా చూస్తాన న్నారు. భూములు కోల్పోయిన రైతులు అధై ర్యపడొద్దన్నారు. సమావేశంలో అదనపు కలె క్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మంగీలాల్, సింగ రేణి జీఎం హాబీబ్ హుస్సేన్, ఎస్‌వోటు జీఎం కవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మల్హర్, మే 11: మండలంలోని తాడిచెర్ల ప్రభుత్వ పాఠశాలలో 1993-1994 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు 30 ఏండ్ల తర్వాత మంగళవారం స్కూల్‌లో కలుసుకున్నారు. ఒకరినొకరు పరిచయం చేసుకొని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

అనంతరం గురువులు కృష్ణమాచారి, సార్ల రాజయ్య, మల్క భాస్కర్‌రావు, కట్కుం ప్రకాశ్‌రావు, సుంకరి సారయ్య, గట్టు మధుకర్‌ను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో బొంతల రాజమల్లు, గర్రెపెల్లి రమేశ్, భాస్కర్, వేముల సదానందం, శ్రీను, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## 'బడి బాట'ను విజయవంతం చేయాలి

### ములుగు అదనపు కలెక్టర్ శ్రీజ

లక్కీడ్రా నిర్వహిస్తున్న అడిషనల్ కలెక్టర్ శ్రీజ

ములుగురూరల్, జూన్ 11 : ప్రభుత్వ పాఠ శాలలను బలోపేతం చేసేందుకు ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని అదనపు కలెక్టర్ శ్రీజ అన్నారు. మంగళ వారం కలెక్టరేట్‌లో విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్‌ను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తూ బడి మానేసే విద్యార్థుల సంఖ్యను తగ్గిం చాలన్నారు. బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించా ల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని తేల్చి చెప్పారు. అనంతరం ఆమె మండలంలోని జంగాలపల్లి గ్రామంలో జరిగిన బడిబాటలో పాల్గొని గ్రామసభలో పాల్గొన్నారు. డీఈవో పాణిని, డీఆర్‌డీవో శ్రీనివాసకుమార్, విద్యా శాఖ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### లక్కీడ్రా ద్వారా విద్యార్థులకు సీట్ల కేటాయింపు

బెస్ట్ అవైలబుల్ స్కీమ్‌లో భాగంగా లక్కీడ్రా విధా నం ద్వారా 42మంది విద్యార్థులకు వివిధ పాఠశాలల్లో సీట్లు కేటాయించారు. అడిషనల్ కలెక్టర్ శ్రీజ ఆధ్వర్యం లో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, జిల్లా సైన్స్ అధి కారి జయదేవ్, జాకారం గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ యాదగిరి, విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో లక్కీడ్రా తీశారు. అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరానికి 1వ తరగతి, 5వ తరగతిలో ప్రైవే ట్ పాఠశాలల్లో ఉచిత ప్రవేశాల కోసం 110మంది వి ద్యార్థులు దరఖాస్తు చేసుకోగా లక్కీ డ్రా ద్వారా 42మం ది విద్యార్థులకు సీట్లు కేటాయించినట్లు తెలిపారు.

### ప్రభుత్వ స్కూళ్లలో ప్రవేశాలు పెంచాలి

ములుగురూరల్ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయా లని డీఈవో జీ పాణిని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బడిబాట రోజు వారి కార్యక్రమాలను విజయ వంతం చేస్తూ ప్రజలకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంచాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు చెప్పారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్త